నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
జగిత్యాల
మంగళవారం 21 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 21, 2023
JAGTIAL
పేజీలు PAGES : 12

# మానకొండూర్‌లో అందరికీ ఒకేసారి దళితబంధు

## హుజూరాబాద్ మాదిరిగానే అమలు చేస్త

- రసమయిని 70వేల నుంచి 80వేల ఓట్లతో గెలిపించండి ● దళితబంధు సాంక్షన్ చేయడమే కాదు, నేనే వచ్చి ఇస్త ● ఆటోలకు ఫిట్‌నెస్ చార్జీలు రద్దు చేస్తున్న
- మూడు సర్వేల్లోనూ రసమయే గెలుస్తున్నడు ● కాంగ్రెసోళ్లు మూడు గంటలే కరెంటు ఇస్తమంటున్రు ● లేదంటే 10హెచ్‌పీ మెటర్లు పెట్టాలని చెబుతున్రు
- అట్లయితే రైతు బతుకు ఆగమే ● బీజేపీకి ఓటేస్తే మోరిలో వేసినట్టే ● అందుకే ఆలోచించి ఓటువేయాలి ● మానకొండూర్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్



హుజూరాబాద్ తరహాలోనే మానకొండూర్ నియోజకవర్గంలోని దళితులందరికీ 'దళిత బంధు' ఒకేసారి వర్తింప జేస్తామని, అర్హులందరికీ అందిస్తామని బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. పథకం మంజూరు చేయడమే కాదు, తానే స్వయంగా వచ్చి కూర్చొని అమలు జేస్తానని స్పష్టం చేశారు. సర్వేలన్నీ రసమయి బాలకిషన్ విజయాన్ని సూచిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ వచ్చినప్పుడల్లా ఓ స్కీం ప్రకటిస్తున్నానని, ఇవాళ ఆటో రిక్షా వాళ్లకు శుభవార్త చెబుతున్నానని, ఏడాది కోసారి కట్టే ఫిట్‌నెస్ చార్జీలను రద్దు చేస్తున్నానని ప్రకటించారు. తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీ కాలనీలో సోమవారం నిర్వహించిన మానకొండూర్ నియోజకవర్గ ఆశీర్వాద సభకు ఆయన హాజరై, సుదీర్ఘంగా ప్రసంగించారు. ఒకవైపు రసమయి సేవలను కొనియాడుతూనే.. మరోవైపు మానకొండూర్ నియోజకవర్గం 2014 ముందు ఎలా ఉన్నదో.. ప్రస్తుతం ఎలా ఉన్నదో కండ్లకు కట్టినట్లుగా వివరించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ డ్రామాలు, ఆ పార్టీ అగ్రనాయకులు చెబుతున్న మూడు గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్ల వినియోగం, ధరణి రద్దు వంటి అంశాల గురించి వివరిస్తూనే.. బీజేపీని తూర్పార పట్టారు. మోటర్లకు మీటర్ల పెట్టనందుకు ₹25 కోట్ల గ్రాంటు కోత పెట్టిన, అలాగే ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని ఆ పార్టీకి ఒక్క ఓటు కూడా వేయవద్దని పిలుపునిచ్చారు. ఒక వేళ వేస్తే మోరీలో వేసినట్లే అవుతుందని విమర్శించారు. స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై గ్రామాల్లో చర్చపెట్టాలని బీఆర్‌ఎస్ శ్రేణులకు సూచించారు. ప్రతి ఓటరు తన ఓటును ఆలోచించివేయాలని, ఆగమై ఓటు వేస్తే ఐదేండ్ల భవిష్యత్ అంధకారం అవుతుందని హెచ్చరించారు.

- కరీంనగర్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ కరీంనగర్ (నమస్తే తెలంగాణ)



### ఓటుతోనే బుద్ధి చెబుతం..

కాంగ్రెస్ ఏండ్ల కొద్ది పాలించి రైతులను ముంచింది. వ్యవసాయాన్ని అధ్వానం పట్టించింది. కరెంట్ ఇయ్యక, నీళ్లు ఇయ్యక గోస పెట్టింది. ఇప్పుడు సంతోషంగా మా బతుకు బతుకుతుంటె ఆ పార్టీ పెద్దలు కరెంట్‌పై ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నరు. మొన్నటిదాకా మూడు గంటల కరెంట్ అన్నరు. లొల్లి చేస్తే.. ఇప్పుడు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్నరు. రైతులు ఎవరన్నా అంత పెద్ద మోటర్ వాడుతరా..? ఆ మోటర్ నడిపించాలంటే రూ.లక్షకు మీదనే అయితయి. పైసా లాభం ఉండది. లోడ్ ఎక్కువై ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయి. మోటర్ స్పీడుకు బావులు, బోర్లలోని నీళ్లన్నీ ఒడుస్తయి. చుక్క కూడా ఉండదు. గిదేందని అడిగితే.. ఇప్పుడు 24 గంటల కరెంటిస్తమని మళ్లో కొత్త ముచ్చట చెబుతున్నరు. రోజుకో మాట మాట్లాడేటోళ్లు మాకేం మేలు చేస్తరు. మాకు ఇప్పుడే మంచిగుంది. చాలినంత కరెంట్ వస్తంది. కాంగ్రెస్ నాయకులు పిచ్చి మాటలు మానుకోకుంటే ఓటుతోనే బుద్ధి చెబుతం.

- కొమ్ము కిష్టయ్య యాదవ్, రైతు, కొత్తపేట, ఎండపల్లి మండలం

# కాంగ్రెస్‌ది కుట్రే

రైతులంటే ఎందుకింత కక్ష?




- ఎకరం పొలమైనా తడుస్తదా..?
- ఎట్లిస్తరు అని అడిగితే 10హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలంటున్నరు
- వాళ్లు కొనిస్తరా..? అది పెడితే ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటయా..?
- కాలతయి.. లైన్లు అన్నీ దెబ్బ తింటయి
- ఇట్లా కరెంట్‌పై పూటకోమాట ఎందుకు మాట్లాడుతున్నరు
- మళ్లీ మా జీవితాలు నాశనం చేయడానికా..?
- మేం మోసపోం.. కష్టాల్లో పడం ● కాంగ్రెస్ నేతల తీరుపై రైతుల ఆగ్రహం
- ఆగమైతే గోస తప్పదంటూ హెచ్చరికలు

.. 12లో

''నాటి బాధలన్నీ మర్చిపోయి ఇప్పుడిప్పుడే సంతోషంగ ఎవుసం చేసుకుంటున్నం. 24 గంటల ఉచిత కరెంట్, పుష్కలమైన నీళ్లతో మంచిగ రెండు పసళ్లు పండించుకుంటుంటే కన్నుగొట్టిన కాంగ్రెస్ మళ్లీ కొత్త కథ షురూ చేస్తంది. మీ పాలన వద్దని బండకేసి కొట్టినంక కూడా బుద్ధిరాలె. ఇప్పుడు ఎన్నికలు వచ్చినయో లేదో.. కరెంట్‌పై పూటకోమాట మాట్లాడుతంది. ఆ పార్టీని నమ్మితే మా బతుకులు ఆగమైతయి. ఆ పార్టీ నాయకులు రోజుకో మాట మాట్లాడుతున్నరు. మొన్ననేమో.. సాగుకు మూడు గంటల కరెంటిస్తే సరిపోతదని రేవంత్‌రెడ్డి అన్నడు. మూడు గంటల్లోనే మూడెకరాలు పారించవచ్చని మాట్లాడుతున్నడు. ఎట్లా పారుతదో చెప్పాలి. ఎన్నడన్నా ఎవుసం చేసిన మొఖమేనా..? మేం గట్టిగ మాట్లాడితే.. మళ్లీ 10హెచ్‌పీ మోటర్ పెట్టాలంటుండు. మా రైతులు ఎవరైనా అంత పెద్ద మోటర్లు వాడుతరా..? వాడితే ఇప్పుడు పెట్టిన ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటయా..? అయినా ఆ మోటర్ పెట్టుకోవాలంటే రూ.లక్షకు మీదనే ఖర్చయితది. రూపాయి పాయిదా ఉండదు. ఇదేందని లొల్లి చేస్తే ఇప్పుడు 24 గంటల కరెంట్ ఇస్తమంటున్నరు.. నెల రోజుల్లోనే మూడు మాటలు మాట్లాడిన్రు. నిజానికి ఇప్పుడు మాకు కావాల్సినంత కరెంటు ఉంది. కేసీఆర్ వచ్చినంక ఢోకాలేకుండా పోయింది. కంటినిండా నిద్రపోతున్నం. మాకు అవసరమైనప్పుడు వెళ్లి మోటర్ పెట్టుకుంటున్నం. ఇన్ని సౌలతులుండంగా ఆ పూటకో మాట మాట్లాడే పార్టీ మాకు అవసరం లేదు. మా బతుకులు మేం ఆగం జేసుకోం.'' అంటూ జిల్లా రైతులు మండిపడుతున్నారు. ఎవుసానికి ఇచ్చే ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ ఆడుతున్న డ్రామాలపై కన్నెర్రజేస్తున్నారు.

- కరీంనగర్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



ఎల్ ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన ప్రజలు

.. 2లో

.. 4లో

## నా ప్రాణం ఉన్నంత వరకూ ఇథనాల్ ఫ్యాక్టరీ పెట్టనివ్వను

- ఇదివరకే చెప్పా.. ఇప్పుడూ ఒట్టేసి చెబుతున్నా
- కాంగ్రెస్ నాయకుల దుష్ప్రచారం నమ్మొద్దు
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- వెల్గటూర్ మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్ర

వెల్గటూర్: శాఖాపూర్‌లో యువతిని ఓటు అభ్యర్థిస్తున్న ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

